జూన్ 5, 2003

## 'స్టేపిల్ చేయని నోట్లను మాత్రమే స్వీకరించండి' ప్రజానీకానికి భారతీయ రిజర్వు బ్యాంకు విజ్ఞప్తి

స్టేపిల్ చెయ్యని నోట్ల రూపంలో మాత్రమే నగదును, వసూళ్ళు - చెల్లింపుల వ్యవహారాల్లో వినియోగించమని కోరుతూ బ్యాంకు నవంబరు 7, 2001 తేదీన జారీ చేసిన ఉత్తర్వు అమలు కాకపోవటాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, అందులోని సాధక బాధకాలను, కారణాలను చర్చిస్తూ జూన్ 5, 2003 నాటి దిన పత్రికలు వార్తా కథనాలను ప్రచురించాయి.

ప్రజల్లో ఇటువంటి అవాస్తవ వార్తా కథనాల వల్ల కలిగే అయోమయాన్ని తొలగించే ఉద్దేశంతో, బ్యాంకు నవంబరు 2001లో ఈ ఆదేశాల అమలు కోసం నియమావళిని జారీ చేసింది. బ్యాంకులు నోట్ల లెక్కింపు యంత్రాలు, నోట్ బండ్లింగ్ (కట్టలు కట్టే) యంత్రాలు మొదలైనవి సమకూర్చుకోవల్సిందిగా ఈ ఆదేశాల్లో రిజర్వు బ్యాంకు సూచించడం జరిగింది. ఈ విషయంలో రిజర్వు బ్యాంకులు బ్యాంకులకు తగిన మౌలిక సదుపాయాలు, విధి విధానాలు రూపొందించుకోవడానికి, ఏర్పరచుకోవడానికి కావలసిన దానికంటే ఎక్కువ వ్యవధినే ఇచ్చింది. ప్రతిపాదిత నోట్ బండ్లింగ్ యంత్రాలు నోట్ల పాకెట్లను అడ్డంగాను, నిలువుగాను కట్టలు కట్టి, ఒక్క నోటు కూడా తొలగించడానికి వీలు లేనంత దుర్భేద్యంగా మార్చగలవు. ఈ సందర్భంలో చెప్పుకోదగిన అంశం ఒకటుంది. అది, రిజర్వు బ్యాంకుతో వ్యవహారాలు గల అన్ని ముఖ్యమైన ప్రభుత్వ శాఖలు-

రైల్వేలు, పోస్టల్, కస్టమ్స్, ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, మిల్క్ కమిషనరేట్ కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ అస్యూరెన్సస్ కార్యాలయం, కోల్‌కత కలెక్టరేట్ ఈ నిబంధనను తూచా తప్పకుండా పాటిస్తున్నాయి. తమ నగదును స్టేపుల్ చేయకుండానే బ్యాంకుకు సమర్పిస్తున్నాయి.

రిజర్వు బ్యాంకు కోలకత కార్యాలయంలోనే బ్యాంకు ఉత్తర్వులు అమలు కావడం లేదనే వాదనలో నిజం లేదు. నిజానికి ఈ విషయంలో దేశవ్యాప్తంగా రిజర్వు బ్యాంకు అన్ని కార్యాలయాల్లో నగదు లావాదేవీలన్నీ స్టేపిల్ చేయకుండానే జరుగుతాయి. తిరిగి జారీ చేయదగిన (కొత్తవి కాని) నోట్లను స్టేపుల్ చేయకుండా అడ్డంగాను, నిలువుగాను కట్ట కట్టి కౌంటర్ల ద్వారా జారీ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు, మిగతా బ్యాంకులు, ప్రభుత్వరంగ సంస్థలు ఈ విధానాన్ని తూచా తప్పకుండా అనుసరించడానికి దోహదం చేస్తాయి. ఈ విషయంలో వెల్లువెత్తుతున్న సందేహాలు, అనుమానాలు పూర్తిగా నిరాధారమైనవి.

నోట్లను స్టేపుల్ చేసే సంప్రదాయానికి తిలోదకాలిచ్చే నిర్ణయాన్ని భారతీయ రిజర్వు బ్యాంకు, మరియూ భారత ప్రభుత్వం 1995లోనే తీసుకొన్నారు. 1996 నుండి దీన్ని క్రమంగా అమలుపరుస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కొన్ని ప్రభుత్వ శాఖలు భారతీయ స్టేట్ బ్యాంకును నోట్లను స్టేపుల్ చేసి ఇమ్మని కోరడం గర్హనీయం. ప్రభుత్వరంగ బ్యాంకుల ఛైర్మన్లు అనేక సమావేశాల్లో, బ్యాంకు యొక్క క్లీన్ నోట్ విధానానికి హృదయపూర్వకంగా సహకరిస్తామని మాట ఇచ్చారు. కనుక ఆయా ప్రభుత్వ శాఖలను, రిజర్వు బ్యాంకు విధానానికి అనుగుణంగా దారిలోకి తీసుకొని రావాల్సిన బాధ్యత స్టేట్

బ్యాంకు, తదితర బ్యాంకులపై ఉంది.

ఇప్పుడు దేశంలో తగినంత పరిమాణంలో కొత్త నోట్లు, ారీ చేయదగ్గ నోట్లు, నాణేలు సరఫరా అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 0 బిలియన్ పైచిలుకు శిథిలమైన నోట్లు సర్క్యులేషన్ నుండి ఉపసంహరించడం జరిగింది. రిజర్వు బ్యాంకు కార్యాలయాలు ఆధునీకరించడం ద్వారా, మేలైన నోట్ల సరఫరా నిరంతరంగా ొనసాగడానికి, బ్యాంకు తన కరెన్సీ చెస్టు కార్యాలయాలతో నిరంతరం ంప్రదింపులు జరుపుతూనే ఉంది.

(బ్యాంకులు స్టేపిల్ కాని నోట్లను మాత్రమే అంగీకరిస్తున్నందున) పశ్చిమ బెంగాల్ ఎలక్ట్రిసిటీ బోర్డు, బియస్‌యన్‌యల్, సిఇఎస్‌సి వంటి సంస్థలు స్టేపుల్ చేసిన నోట్లను జమ చేస్తున్నాయనే వాదనలో నిజం లేదు. సిఇఎస్‌సి వంటి సేవా సంస్థలు, ప్రభుత్వ శాఖలు తమ నగదు వ్యవహారాల్ని అడ్డంగాను, నిలువుగాను బండిల్ చేసే యంత్రాలు ఉపయోగించడం ద్వారాను, పాలిథిన్ కవర్ల వాడకం ద్వారా ఆధునీకరించుకోవాల్సిన అవసరం ఉంది.

స్టేప్లింగ్ వల్ల నోట్ల జీవితకాలం తగ్గడమే కాకుండా, నోట్ల ముద్రణకయ్యే కాగితాన్ని దిగుమతి చేసుకునేందుకు విదేశీమారక ద్రవ్యాన్ని గణనీయంగా వాడాల్సి వస్తోంది. ప్రజలకు ఈ విషయంలో మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించవలసి ఉంది. స్టేపుల్ కాని నోట్లను కట్టలు కట్టడానికి పాలిథిన్ సంచులు వాడటానికి తగినంత స్వేచ్ఛ, అవకాశాలు ఉన్నాయి. వాటిని పూర్తి స్థాయిలో వాడుకోవాల్సి ఉంటుంది.

'మేలైన పరిశుద్ధమైన నోట్ల' విధానం ప్రయోజనాలను ఉద్దేశించి బ్యాంకు చేపట్టిన పథకం. వేగంగా నోట్లను ప్రాసెస్ చేసే యంత్రాలు

నెలకొల్పడం ద్వారా నోట్లను అన్‌స్టేపుల్ కండిషన్‌లో తీసుకోవడం, తిరిగి జారీ చేయడం సాధ్యపడుతుంది. కావలసిందల్లా అన్ని స్థాయిల్లోనూ దీనిపట్ల సానుకూల దృక్పథం చూపడమే.

**అజిత్ ప్రసాద్**

మేనేజర్

పత్రికా ప్రకటన : 2002 - 2003/1246